మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

గురుకులాలపై
ప్రభుత్వ సీతకన్ను

- విద్యార్థులు శవాలై బొందల పడుతున్నారు
- విద్యార్థి ఆరాధ్య మృతి ప్రభుత్వ హత్యనే
- దేశ సైన్యంలో పని చేద్దామనుకున్న ఆరాధ్య ఆదిలోనే తుడిచిపెట్టారు
- స్వగ్రామంలో ఆరాధ్యమృతదేహాన్నికి నివాళులర్పించిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, జైపాల్ యాదవ్

విద్యార్థి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

వెల్దండ,ఫిబ్రవరి7 ప్రభాతవార్త:వెల్దండ మండలంలోని చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన ఆరాధ్య బాలానగర్ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసిస్తుంది. పాఠశాలలో గురువారం ఉదయం ఉరివేసుకుని మృతి చెందిందని పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన పాఠశాలకు వెళ్లగా మృతదేహాన్ని షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరాధ్య మృతిపై పలు అనుమానాలను తల్లిదండ్రులు వ్యక్తం చేశారు. బాలిక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత స్వగ్రామనికి తీసుకురాగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గురుకులాల మాజీ కార్యదర్శి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు మృతి చెందిన విద్యార్థి ఆరాధ్యకు - మిగతా4లో..

ఘోర రోడ్డు ప్రమాదం

కంటైనర్ల మధ్యలో నుజ్జు నుజ్జు అయిన కారు

కారులో ఇరుక్కుని ఇద్దరు దుర్మరణం

అడ్డాకుల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధి బలీదుపల్లి చౌరస్తా బ్రిడ్జి దగ్గర నేషనల్ హైవే 44 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి కొత్తకోట వైపు వెళ్తున్న డీసీఎం సడన్ బ్రేక్ వేయడంతో వెనకాల ఉన్న కారు, కారు వెనకాల ఎయిర్ ఫోర్స్ జిప్సీ జీపు ఢీకొనగా వెనకాల ఉన్న మరో కంటైనర్ ముందు ఉన్న రెండుకార్లను ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ఇద్దరు మృతి చెందగా,మరో నలుగురికి త్రీవ గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పెద్దమందడి ఎస్సై యుగంధర్ రెడ్డి ప్రమాద స్థలానికి చేరుకుని క్షతగాత్రులను జిల్లాఆస్పత్రికి తరలించారు.వివరాలకు వెళ్తే మృతులు నందికొట్కూర్ కర్నూలు జిల్లాకు చెందిన హాజీరంబి(45), సాఫియాన్ (10)లుగా గుర్తించారు.హాజీరంబి భర్త చిన్నబాబు,కుమారుడు మౌలాలి,కోడలు సిద్ధిబీ, కూతురుజాహ్నవికి,త్రీవగాయాలయ్యాయి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ఈయాక్సిడెంట్‌తో 2కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ప్రమాదానికి గురైన కారు, జీపు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎమ్మెల్యే

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి అంగన్వాడీ కేంద్రాల లో చిన్నారి బాలబాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సూచించారు. ఈ మేరకు శుక్రవారం రోజు పట్టణంలోని బీసీ కాలనీలో గల అంగన్వాడి కేంద్రాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆకస్మికతనికి నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలలో అక్కడక్కడ విద్యార్థిని విద్యార్థులు అస్వస్థకు గురవుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని చిన్నారి బాలబాలికలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే విషయంలో ఎలాంటి అశ్రద్ధ వహించిన కఠినచర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీహరి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పరమేష్ ,రహమతుల్లా, తులసి, రాజు యాదవ్ ,శ్రీనివాసులు ఉన్నారు.

ఆత్మకూరులోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

స్థానిక సమరానికి



- వారంలో నోటిఫికేషన్ ?
- పది పరీక్షలకు ముందే ఎన్నికలు?
- 15లోపే పీవో, ఏపీవోలకు మొదటి దశ శిక్షణ
- ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త: స్థానిక ఎన్నికలకు రంగం సమాయత్తమవుతున్నది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం వేగంగా ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికేపోలింగ్ కేంద్రాలు, బూత్‌లు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం కాగా అధికారులకు శిక్షణ కూడా ప్రారంభంకానున్నది. ఇంటింటి సమగ్ర కుటుంబ ఆర్థిక సామాజిక కుల గణన సర్వే కూడా పూర్తి కావడంతో ఎన్నికల నిర్వహణకు మరింత సులభమైంది. ఈ మేరకు మొన్న సిఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని మెజార్టీ ఏకగ్రీవాలకు ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేయడంతో నేడో రేపో నోటిఫికేషన్ వెలువడనున్నట్లు సమాచారం. అయితే ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారా..పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తారా అనే సందిగ్ధంలో ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

గ్రామాల్లో రాజకీయ వేడి

పల్లెల్లో పంచాయతీ ఎన్నికల వేడి మొదలైంది. దాదాపు ఆరేండ్ల తర్వాత స్థానిక ఎన్నికలు జరుగుతున్నందునా గ్రామాల్లో తీవ్ర చర్చలు రాజకీయ వేడి రాజుకుంటున్నది. రిజర్వేషన్లు సమీకరణాలు ఇతరత్రా అంశాలపై పల్లెల్లో చర్చలు మొదలయ్యాయి. ఆయా పార్టీల వారీగా సమీకరణాలు చేస్తూ మద్దతు మూటగడుతూ ముందుకు సాగుతున్నారు. ఆశావహులు సర్పంచ్ సీటు కోసం ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటి నుంచే దవత్‌లు కూడా ఇస్తూ మచ్చిక చేసుకుంటున్నారంటే రాజకీయం ఎంత రసవత్తరంగా ఉండనుందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఒక్కో గ్రామంలో ఇద్దరు ముగ్గురు ఆశావహులు ఉండడంతో ఎవరికి సర్దిచెబుతారో, ఎవరిని బుజ్జగిస్తారో తెలియాలంటే కొంత కాలం వేచి ఉండాల్సిందే. ఈమేరకు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్ అధికారులు ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి కలెక్టర్లకు ఆదేశాలు అందినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా ఈ వారంలోనే నోటిఫికేష్ వెలువడనున్నట్లు తెలుస్తున్నది. ఈ మేరకు ఎన్నికల విధులకు సంబంధించి శిక్షణ ఇచ్చేందుకు పీవో, ఏపీవో ఈ నెల 15లోపు మొదటి విడుత శిక్షణ - మిగతా2లో..

జిల్లా	పంచాయతీలు	ఎంపీటీసీలు	వార్డులు
మహబూబ్‌నగర్	441	169	3836
నాగర్‌కర్నూల్	461	210	4140
వనపర్తి	268	133	2436
జోగులాంబ	255	141	2390
నారాయణపేట	291	140	2455

దేశంలో కులగణన చేసిన
మొదటి రాష్ట్రం

- కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం
- ఇచ్చిన హామీల అమలు కోసం కృషి
- ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

చిన్నంబావి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : దేశంలో ఏ రాష్ట్రంలో కూడా కులగణన జరగలేదని, తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణనలతో సామాజిక న్యాయం జరుగుతుందని, 30 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సైతం సుప్రీంకోర్టు తీర్పు అనంతరం వన్ మ్యాన్ కమిషన్ ఏర్పాటుతో దళితులందరికీ న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం చిన్నంబావి మండల కేంద్రంలో గూడెం గ్రామం నుండి చిన్నంబావి మండల కేంద్రానికి గల నాలుగు కిలోమీటర్ల బిటి రోడ్డు, కాశిరెడ్డి వాగుపై వంతెన నిర్మాణానికి సిఆర్ఆర్ నిధుల నుంచి రూ. 2.80 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ఆయన అన్నారు. దేశంలో సుదీర్ఘకాలం తర్వాత కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అది కాంగ్రెస్ ఎజెండాలో భాగమని అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేసి తీరాలని రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందని,పార్లమెంటులో పలు వేదికలపై బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణలో మాదిగ, మాల, వారి ఉప కులాలకు జనాభా దామాషా ప్రకారం న్యాయం చేయడం జరిగిందని మంత్రి జూపల్లి అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి కోసం కర్ణాటక ప్రభుత్వాన్ని కోరడానికి వెళితే సోషల్ మీడియాలో మంత్రి జూపల్లి ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున - మిగతా4లో..

సిఆర్‌పి వ్యూహం..

పైలట్ ప్రాజెక్టుగా మహబూబ్‌నగర్ ఎంపిక

స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యం

సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

మహబూబ్‌నగర్‌లో సిఆర్‌పి వ్యూహం కార్యక్రమం ప్రారంభం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : గ్రామాల్లో మహిళలకు అవగాహన కలిగించి మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసేందుకు సి.ఆర్.పి వ్యూహం కార్యక్రమం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి ప్రారంభం చేస్తున్నట్లు రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) సి.ఈ.ఓ దివ్య దేవరాజన్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి)లో సంఘాల బలోపేతంకు సి.ఆర్.పి.వ్యూహం కార్యక్రమం ప్రారంభ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఆమె జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఆర్‌పిలు,త్రిపుర,గోవా ఇతర రాష్ట్రాల్లో మహిళలకు సంఘాల ఏర్పాటుపై శిక్షణ నిచ్చారని అన్నారు. మన రాష్ట్రంలో మన ప్రాంతంలో సిఆర్‌పిలు గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం చేసేందుకు సి.ఆర్.పి.వ్యూహం ప్రారంభం ఉమ్మడి మహబూబ్ నగర్‌జిల్లాలో పాలమూరు మహా సమాఖ్య, స్తంభాద్రి మహా సమాఖ్య,ఓరుగల్లు మహా సమాఖ్యలకు చెందిన సిఆర్‌పిలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సిఆర్‌పిలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణ పేట, నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో మహిళా సంఘాల ఏర్పాటు, ప్రోత్సాహం,బలోపేతం చేయుటకు 8రోజులు కేటాయించిన జిల్లాలో గ్రామాలకు వెళ్లి అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.గ్రామాల్లో మహిళలకు చాలాఅంశాలపై అవగాహన తక్కువ,సంఘాల ఏర్పాటు తెలియదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఐటి, పరిశ్రమల ఏర్పాటు జిడిపిలో ముందు స్థానంలో ఉన్నప్పటికీ మహిళలు, పిల్లల్లో పోషకాహార లోపం, ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలు ఉన్నారని అన్నారు. స్వయం సహాయక సంఘాలలో 47 లక్షల మంది మహిళలు రాష్ట్రంలో సభ్యులుగా ఉన్నారని అన్నారు. మహిళా సంఘాలో మహిళలు సంఘటితంగా గ్రూప్‌గా ఉంటే ఏదైనా సాధించ వచ్చని అన్నారు. సమాజంలో సామాజిక సమస్యలు పరిష్కారం చేయవచ్చని అన్నారు. మహిళలపై హింస వంటి సమస్యలు బాధిత మహిళలకు తోడుగా మహిళలు ఐక్యంగా ఉంటేనే ఎదుర్కోవచ్చని తెలిపారు. సామాజిక సమస్యలు గురించి చర్చించి ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రైవేట్ మైక్రో ఆర్థిక సంస్థల రుణం చక్ర వడ్డీ ఉచ్చులో పడకుండా మహిళలను ఆదుకోవాలని స్త్రీ నిధి, పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ ద్వారా రుణం అందించాలని అన్నారు గ్రామాల్లో ఇంకా 20శాతం మహిళలు సంఘాల బయట అన్నారు. నిరుపేదలు,ఒంటరి, దివ్యాంగ మహిళలు,ఎస్.సి.,ఎస్.టి.,మహిళలను అందరినీ గ్రూప్‌లో చేర్పించాలని అన్నారు. ఇన్సూరెన్స్ భీమా, ప్రమాద భీమాల గురించి, పొదుపు గురించి పంచ సూత్రాలపై అవగాహన కలిగించాలని అన్నారు. సంఘాల రికార్డ్స్ అన్ని ఖచ్చితంగా ఉండాలని, అద్దంలా ఉండాలని సూచించారు. రికార్డ్స్ సక్రమంగా ఉంటేనే లోన్ భీమా, ప్రమాద భీమా అందుతుందని అన్నారు. 8 రోజులు ప్రణాళిక ననుసరించి మహిళా స్వయం సహాయక సంఘాలకు శిక్షణా నందించి బలోపేతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సంఘాల బలోపేతం సిఆర్‌పి వ్యూహం కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లా నుండి ప్రారంభం చేయడం సంతోషంగా ఉందన్నారు. తాను రాష్ట్ర పేదరిక నిర్మూలనా సంస్థలో సి.ఈ.ఈఒగా,డి.అర్.డి. ఏపి.డిగా పనిచేశానని, పేదరిక నిర్మూలనకు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, గ్రామైక్య సమాఖ్య, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్య,రాష్ట్రసమాఖ్యలు బాగా పనిచేసి దేశానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలపాలన్నారు.సిఆర్‌పిలు మహిళా సంఘాలు మొదలైన చోట మొదలుపెట్టి తిరిగి సిఆర్‌పి వ్యూహం ద్వారా మరింత ముందుకు వెళ్లాలన్నారు.ఈసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ సెర్ప్ (ఐబి) డైరెక్టర్ నవీన్, మహబూబ్‌నగర్ డిఆర్‌డిఓ నర్సింహులు, గద్వాల డి.అర్.డి.ఓ నర్సింగరావు,వికారాబాద్ డిఆర్‌డిఓశ్రీనివాస్,నారాయణ పేట డిఆర్‌డిఓ మొగిలప్ప, డిఆర్‌డి ఆర్‌లు, అదనపు పిడిలు, ఏపిఎంలు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఈఓ దేవా దివ్య రాజన్

ఆధ్యాత్మికత భావాన్ని
పెంపొందించుకోవాలి : ఎమ్మెల్యే

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ప్రస్తుత సమాజంలో ప్రజలు ఆధ్యాత్మికత భావాన్ని పెంపొందించుకుంటేనే స్నేహభావంతో జీవించగలుగుతామని మఖ్తల్ నియోజకవర్గం సభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పదవ వార్డులో పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం పట్టణ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో ప్రస్తుతం పట్టణ ప్రజలు సామూహికంగా కలిసి పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం చర్యలు చేపట్టడం అభినందించదగ్గ విషయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పలువురిని అభినందించారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణంతో పాటుగా ఆత్మకూర్ పట్టణ ప్రగతికి తన వంతు కృషి చేసేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం వరకు దాదాపు 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేయడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తక్షణమే అధికారులను ఆదేశించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్, ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, మఖ్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు తులసిరాజు యాదవ్ ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రహమతుల్లా ,పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూరులో పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్న మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని
ఘనంగా నిర్వహించాలి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ఫిబ్రవరి, 15న గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి సూచించారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి అధ్యక్షతన సంత్ శ్రీసేవాలాల్ 286వ జయంతి వేడుకల నిర్వహణపై గిరిజననాయకులతో సమీక్షసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్‌జయంతి వేడుకలను పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేయాలని సూచించారు. ఇందులో గిరిజన సంఘాలనాయకులు,ఉద్యోగులు బాధ్యతలు తీసుకొని గిరిజన సాంప్రదాయ బద్ధంగా,భక్తిశ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్‌కుపూజలు నిర్వహించేవిధంగా చూడాలన్నారు.అధికారులు,గిరిజనసంఘంనాయకులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం ద్వారా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణ యించి వేడుకల నిర్వహణకు వనపర్తి జిల్లాకు రూ. 2.68లక్షలు మంజూరు చేయడం - మిగతా4లో..

బీఆర్ఎస్‌లో అంతా అవినీతిమయం

- పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకు దోపిడే
- రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిన బీఆర్ఎస్
- భూత్పూర్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే

భూత్పూర్ మున్సిపాలిటీ పదోవార్డు సీసీ రోడ్డ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

భూత్పూర్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త : రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో పైస్థాయి నుంచి కిందిస్థాయివరకు నాయకులు అవినీతిలో కూరుకుపో యారని,బీఏర్‌సంతా అవినీతిమయంగా మారిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) విమర్శించారు. పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోచుకుని రాష్ట్రాన్ని లక్షల కోట్లు అప్పుల పాల్జేశారని అన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీని ఐదేళ్ల పాటు తమ చేతుల్లో ఉంచుకుని,దొరికినదంతా దోచుకుని లక్షలరూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మున్సిపాలిటీనీ చైర్మన్ తన చేతుల్లో ఉంచుకుని కొనుగోలు చేయకుండా రెండు అద్దె ట్రాక్టర్లను కొనసాగించి నెలనెలా రు.1,32లక్షలు చెల్లిస్తూ అధికారదుర్వినియోగానికి పాల్పడుతూ లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. శుక్రవారం ఎమ్మెల్యే జీఎంఆర్ భూత్పూర్ మున్సిపాలిటిలోని 2,4,5,9,10వార్డులలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపనలు చేయడంతో పాటు పదో వార్డులోని మిని ట్యాంక్‌బండ్ పార్కు వద్ద ఎస్‌బీఐ సహకారంతో నూతనంగా రు.26లక్షలతో మంజూరైన రెండుట్రాక్టర్లు,ఓ వైకుంఠధామం వాహనాలను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు.రెండో వార్డులో రోడ్డు నిర్మాణ పనులు, 4, 5, 9, 10వార్డులలో సీసీరోడ్లు,డ్రైనే జీ కాల్వల నిర్మాణాలకు భూమిపూజ,మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్ల నిర్మాణాలు,ఊర చెర్వు నుంచి శివాలయం వరకు మేజర్ స్ట్రోమ్ వాటర్ నిర్మాణాలు,పదోవార్డులో ఉన్న శివాలయం వద్ద ఉన్న కల్వర్టు నుంచి నాగర్‌కర్నూల్ రోడ్ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ వరకు మేజర్ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ భూమిపూజ చేసి శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గతప్రభుత్వం పదేళ్లలో ఓ ఒక్క రోడ్డును నూతనంగా నిర్మించలేదని ఆరోపించారు.సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలో ఇందిరమ్మ ఇళ్లు, రెండొందలయూనిట్ల ఉచిత విద్యుత్తు,మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,రు.ఐదొందలకే గ్యాస్ సిలెండర్,రేషన్ కార్డులు,రైతు భరోసా వంటి బృహత్తర పథకాలను అమలు చేసి ప్రజా సంక్షేమ ప్రభుత్వం, రైతుల ప్రభుత్వంగా కాంగ్రెస్ పేరుతెచ్చుకుందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రసాదించిన అభయ హస్తం తిరిగి వేల కోట్ల రూపాయల్ని మహిళా గ్రూపులు, సంఘాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు.భూత్పూర్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు వచ్చిన ఎమ్మెల్యే జీఎంఆర్‌ను నాయకులు గజమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు.బ్యాంక్ సహకారంతో మహిళా సంఘాలకు మంజూరైన రు.కోటి విలువ చేసే చెక్కును ఎమ్మెల్యే జీఎంఆర్ - మిగతా2లో..

మహిళా సంఘాల గ్రూపులకు రు.కోటి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపార సముదాయాలకు చెందిన యాజమానులు ప్లాస్టిక్ వినియోగించిన పక్షంలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూర్ మున్సిపల్ కమిషనర్ చెక్కి శశిధర్ హెచ్చరించారు. ఈమేరకు శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలోని పలు దుకాణ సముదాయాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పట్టణంలోని రాందేవ్ కిరాణా షాప్‌లో అక్రమంగా నిల్వ వుంచినటువంటి సింగిల్ జ్యూస్ ప్లాస్టిక్ బ్యాగులను స్వాధీన పరచుకోవడమే కాకుండా దుకాణ యజమానికి 2000 రూపాయలను జరిమానా విధించారు.ఈసందర్భంగా మున్సిపల్‌కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని కిరాణాషాపుల యజమానులే కాకుండా హోటల్ సి యజమానులు సైతం ప్లాస్టిక్ వినియోగించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ వెంబడి కార్యాల య సిబ్బంది తదితరులు ఉన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ శశిధర్

సర్వే పొరపాట్లతో బీసీలకు వెన్నుపోటు

తెలంగాణ జాగృతి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దాసరి విజయ్ ముదిరాజ్

కొత్తకోట,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన తప్పుల తడక అని తేలిందని సర్వే పొరపాట్లతో బిసిలకు వెన్నుపోటు పొడించిందని తెలంగాణ జాగృతి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దాసరి విజయ్ ముదిరాజ్ ఆరోపించారు. శుక్రవారం కొత్తకోటలో వి లేకరులతో మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే పేరుతో నిర్వహించిన ఈ ప్రహసనంలో బీసీల జనాభాను తక్కువగా చూపించిందని అన్నారు. మండల్ కమిషన్ అంచనాలప్రకారం దేశంలో బీసీల జనాభా 52 శాతం, ఏ రాష్ట్రంలో చూసినా బీసీల జనాభా 50 కంటే తక్కువ ఉండదు.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో మాత్రం బీసీల జనాభా 46 శాతమని ప్రభుత్వం ప్రకటించిన లెక్కలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయని అన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్రసర్వేలో బీసీల జనాభా 51 శాతంగా తేలిందని, పదేండ్లలో బలహీనవర్గాల జనాభా కోటి 85 లక్షల నుంచి కోటి 64 లక్షలకు తగ్గిందని చెప్పారు. రాష్ట్ర జనాభా పెరిగినప్పుడు అదే నిష్పత్తిలో బీసీల జనాభా పెరగాలి కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నదని విమర్శించారు. మరోవైపు కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాత్రం పార్టీ పరంగా ఇచ్చేందుకు సిద్ధమంటున్నారని తెలిపారు.

శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

కొత్తకోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కొత్తకోట పట్టణంలోని కానాయపల్లి గ్రామ శివారులో వెలిసిన శ్రీ కృష్ణ ఆలయంలో నూతనంగా ఏర్పాటుచేస్తున్న విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ నెల 13 నుండి జరిగే శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమాలకు కుటుంబ సమేతంగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఆలయ అభివృద్ధికి మీ సాయం గొప్పదని మీ సహకారం ఎల్లపుడు ఇలాగే ఉండాలని కోరారు. ముందుగా శాలువాతో ఆలన్నను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ టీసీలు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, కొత్తకోట శ్రీకృష్ణదేవస్థాన కమిటీసభ్యులు తిమ్మన్న యాదవ్,సత్యంయాదవ్, పెంటన్న యాదవ్, బాలకొండయ్య, సాయిలుయాదవ్,రాములు యాదవ్, పండ్ల రాములు, సిమెంట్ సాయిలు, తిమ్మన్న యాదవ్, భాస్కర్ యాదవ్, అద్వానీ శ్రీను, శంకర్ యాదవ్, నాయకులు ఖాజామైనొద్దీన్, డాక్టర్ సాజీద్, వసీం, ప్రేమదానం, హలీం, నెహ్రూ, నాగ న్న, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో మాజీ ఎమ్మెల్యే ఆలన్నకు ఆహ్వానం అందిస్తున్న నాయకులు

విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

కడుకుంట్ల పిహెచ్‌సి డాక్టర్ రాచాల రస్మిక రెడ్డి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాచాల రస్మికరెడ్డి అన్నారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బిసి బాలుర కళాశాల వసతి గృహం, ఎ బి వసతి గృహాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాతావరణం మార్పుల వలన కొన్ని సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని సూచించారు. భోజనానికి ముందు భోజనం తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని చెప్పారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థులకు జ్వరం సంబంధిత లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తే మెరుగైన చికిత్స అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, వసతి గృహ సిబ్బంది వైద్య సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

మద్దూర్,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలంలో 170 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి శుక్రవారం రోజు పంపిణీ చేశారు. మద్దూరు మండల పరిధిలోని 108మంది లబ్ధిదారులు మొత్తం డబ్బులు ఒక్కకోటి ఎనిమిది లక్షల 12, వేల 528 మద్దూరు మండలంలో పంపిణీ చేశారు. కొత్తపల్లి మండలం వచ్చేసి 62 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు మొత్తం 62 లక్షల ఏడు వేల రూపాయలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష 16 వేల రూపాయలను పంపిణీచేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకి దక్కిందని ఈసందర్భంగా తిరుపతిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేష్ గౌడ్ , కొత్తపల్లి ఎంపీడీవో జయరాములు ఎంపీడీవో నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నరసింహ, కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్ది భీములు, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

నవాబుపేట, ప్రభాతవార్త 7 ఫిబ్రవరి : మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి జిల్లా సెషన్స్ కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. మండల పరిధిలోని సిద్ధోటం గ్రామానికి చెందిన,ఏనుగొండ వెంకటయ్య మద్యం తాగి మోటర్ సైకిల్ నడుపుతుండగా నవాబుపేట మండల కేంద్రంలో గల అంబేద్కర్‌చౌరస్తాలో పోలీసు అధికారులు ఎస్సై విక్రం డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా మద్యం తాగి ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ఏనుగొండ వెంకటయ్య పట్టుబడ్డాడు. ఎస్సై విక్రం ఆదేశాల మేరకు కోర్టు డ్యూటీ ఆఫీసర్ మహబూబ్‌నగర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శశిధర్ ముందు ప్రవేశపెట్టగా రెండు రోజుల జైలు శిక్ష రూ.5000 జరిమానా విధించగా బాధితుడు కట్టనందున మరొక రోజు జైలు శిక్ష విధిస్తూ మొత్తం మూడు రోజుల జైలు శిక్ష విధించారు. మండల ప్రజలు తాగి వాహనాలు నడపద్దని పోలీసు అధికారులు ప్రజలకు అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నారు.

వివాహ వేడుకలలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్

గద్వాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని మార్లబీడ్, అల్వాలపాడు, పార్చర్ల, పెద్ద చింతరేవుల గ్రామాలలోని ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన పలు వివాహ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంటయూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు, చింతరేవుల సురేష్, ఎల్ఐసీ ఆనంద్, శివరాజ్, గోపాల్, నల్లారెడ్డి, ఆంజనేయులు, ఓబులోనిపల్లి పరుశరాముడు, కృష్ణ, నల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విద్యుత్ నియంత్రికల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మూసాపేట్,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మండలలోని జానంపేట విద్యుత్ సబ్ స్టేషన్‌లో శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ రైతులకు విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూసాపేట, అడ్డాకుల,భూత్పూరు మూడు మండలాల రైతులకు ఉచితంగా దాదాపు రూ. 50 లక్షల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అందిస్తున్నామన్నారు. విద్యుత్ రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఉంటుందని మన జిల్లా నాయకుడే రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నందుకు రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అడిగిన వెంటనే ఉచిత ట్రాన్స్‌ఫార్మర్లను ప్రభుత్వం ఉచిత కరెంటు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంతీయ విద్యుత్ పంపిన సంస్థ ద్వారా వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ నియంత్రికలకు అడిగిన వెంటనే 100 ట్రాన్స్ఫార్మర్లను నియోజకవర్గం ఇచ్చినందుకు డిఈ, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు రైతులు యాసంగి పంటలు క్రాంతి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మొదటగా మండలానికి 10 ట్రాన్స్‌ఫార్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో కరెంటు

విద్యుత్ నియంత్రికలు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

ఉచితంగా ట్రాన్స్‌ఫార్మర్లను రైతు రుణమాఫీ రైతు భరోసా అనేక కార్యక్రమాలు మన మహబూబ్‌నగర్ జిల్లా వాసి ముఖ్యమంత్రి ఉన్నందుకే అనుకున్న సమయానికి అన్ని పథకాలు అందుతున్నాయి అందుకే రైతులు రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మద్దతుగా ఉండాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ చంద్రమోహన్, ఏ డి చంద్రశేఖర్, విద్యుత్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

అధికారులు తాసిల్దార్ రాజు, ఆర్ఐ అరుణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్, జానంపేట సీనియర్ నాయకులు బి. రాజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణయ్య, సూర్య ప్రకాష్ ,లక్ష్మణ్, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాచాల యుగంధర్ గౌడ్

మక్తల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కుల గణనకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి బీసీ రిజర్వేషన్లకు పూర్తి స్థాయిలో చట్టబద్ధత కల్పించాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. మక్తల్ పట్టణంలో శుక్రవారం బిసి పొలిటికల్ జేఏసీ నారాయణపేట జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా మక్తల్ మండలం చిట్యాలకు చెందిన ఊళ్ళ లక్ష్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన పార్టీలు బీసీల సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. బీసీలపై ప్రేమ ఉంటే తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, చట్టసభల ఎన్నికల్లో బీసీల జనాభాకు అనుగుణంగా అన్ని పార్టీలు టికెట్లను కేటాయించాలని, లేనిపక్షంలో బీసీ పొలిటికల్ జేఏసీ పక్షాన తగిన బుద్ధి

నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

చెప్తామని హెచ్చరించారు. నూతన అధ్యక్షుడు ఊళ్ళ లక్ష్మయ్య ఆధ్వర్యంలో జిల్లాలో సభ్యత్వ నమోదు, గ్రామ, మండల కమిటీల ఎన్నికలను వేగవంతం చేసి బీసీలకు తగిన న్యాయం జరిగే విధంగా మాస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఊళ్ళ లక్ష్మయ్యను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వనం తిరుపతయ్య యాదవ్, వజగౌని వెంకటన్న, అక్కల మహదేవన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కల్లూరి నాగప్ప, మాజీ ఎంపీటీసీలు మారుతి గౌడ్, సురేష్ గౌడ్, పద్మ రాములు, మాజీ సర్పంచులు బి. నర్సింహులు, చాపలి నర్సింహులు, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ఆంజనేయులు, మోహన్ గౌడ్, చాపలి వెంకటేష్, విజయ్ గౌడ్, తాయప్ప, బంగారు లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ కొండయ్య, కల్లూరి అంజి, గుర్రం రాఘవేందర్, బత్తుల జితేందర్ గౌడ్, నాగరాజు యాదవ్, దేవర శివ, గౌతమ్ శంకర్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి

మక్తల్,ఫిబ్రవరి7 ప్రభాతవార్త: పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు నేరుగా ప్రభుత్వ కార్యాలయంలో అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్‌కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్‌కుమార్,పట్టణ అధ్యక్షుడు ఏ.రవికుమార్, మాజీ సర్పంచ్ గడ్డంరమేష్,ఫయాజ్,రహమత్ పాష తదితరులు పాల్గొన్నారు.



షాదీముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎంపీ సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తా

ఆత్మకూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : మొత్తం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ద్వారా అహర్నిశలు కృషి చేస్తానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొత్తం నియోజకవర్గ ఇన్చార్జి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు మండలంలోని బాలకృష్ణపూర్ గ్రామాన్ని సందర్శించి బీసీ కమ్యూనిటీ హాలు నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మండల పరిధిలోని బోసింగ్ తండాలో ఐమాక్స్ లైట్లు, మురుగు కాలువల నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలంటే పలువురు లక్ష్మికాంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడంతో ఎంపీ ప్రత్యేక నిధులతో సౌకర్యాలు కల్పించేందుకు ఖచ్చితంగా కృషి చేస్తానని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా మండలంలోని మేడేపల్లి గ్రామం నుండి రామన్పాడు వెళ్లేందుకు రహదారి నిర్మాణానికి అయ్యే నిధులను ఎంపీ నిధులతో పనులను చేపట్టేందుకు సత్వరమే చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. అనంతరం ఆత్మకూరు మండలం బిజెపి పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన అశోక్ ,భూపాల్ ,యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మనోహర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అశోక్, భూపాల్ యాదవ్, నేర్వరాజు ,అశోక్ కుమార్, తమ్మలి విజయ్ ,వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ బిజెపి రాష్ట్ర నాయకుడికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

బీఆర్ఎస్‌లో అంతా అవినీతిమయం : ఎమ్మెల్యే జీఎంఆర్

మొదటి పేజీ తరువాయి భాగం..

మహిళా సంఘాల సభ్యులు,ఆర్పీలకు అందజేశారు. మున్సిపాలిటీకి మంజూరైన నూతన ట్రాక్టర్లను ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించి కొంత సేపు ట్రాక్టర్‌ను నడిపి అందరిని అబ్బుర పరిచారు. ఎమ్మె ల్యే జీఎంఆర్ తొలుత ఎనిమిది వందల చరిత్ర గల్గిన భూత్పూర్ పట్టణ కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమిపూజ, శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టారు.

రైతు భరోసాపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

రైతు భరోసా ఇవ్వరని,కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ నాయ కులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇలాం టితప్పుడు గ్లోబల్ ప్రచారాలు బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు.రాబోయే రెండు నెలల్లో రైతు భరోసా ప్రతి రైతుకు అందుతుందని చెప్పారు.భూత్పూర్ మున్సిపాలిటీలో ఎస్సి ,బీసీ కాలనీలలో రోడ్లు తమ ప్రభుత్వ హయాంలోనే వేసినవ ని,మళ్లీ తమ ప్రభుత్వమే రోడ్లు,డ్రైనేజీలు నిర్మిసోందన్నారు.మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో చేపట్టిన అభివృద్ధిపనుల జాబితాను మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ చదివి వినిపించారు. భూ త్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ అధ్యక్ష తన జరిగిన ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ గౌడ్,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ,కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి నర్సింహులు నాయకులు నర్సింహ్మారెడ్డి, గోవర్ధన్ గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,అన్వర్ పాష, కప్పెట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు టీవీ రెడ్డి,సంజీవరెడ్డి,ఆగిరి రవి,పవన్,శివరాములు,అనుప అంజనేయులులతో పాటు తహశిల్దార్ విజయలక్ష్మి,డీటీ గీత, మున్సిపల్ ఈఈ జగదీశ్‌తో పాటు మున్సిపల్ ఉద్యోగులు నర్సింహులు, శివప్రసాద్,ఆర్పీలు సువర్ణ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మిని ట్యాంక్‌బండ్ పార్కు వద్ద ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

భూత్పూర్ మిని ట్యాంక్‌బండ్ పార్కు వద్ద ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

స్థానిక సమరానికి సై..

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇవ్వాలని ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు జారీ అయినట్లు జిల్లా అధికారులు చెబుతున్నారు.

ఎమ్మెల్యేలకు సీఎం దిశా నిర్దేశం

స్థానిక ఎన్నికలకు సంబంధించి సీఎం రేవం త్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. గురువారం హైదరా బాద్‌లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభి వృద్ధి కేంద్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. స్థానిక ఎన్నికల్లో గ్రామాల కు వెళ్లి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలు వివరించాలని రైతులకు అమలు సంక్షే మాలను క్షుణ్ణంగా తెలుపాలన్నారు. సాధ్యమై నంత వరకు ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నాలు చేయాలని సూచించారు. రైతు సంక్షేమానికి మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న చేయబోనున్న పథకాలను వివరించాలని చెప్పారు. అయితే ఇటీవలే సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే పూర్తి కావడంతో బీసీల రిజర్వేషన్ ఆధారంగా ఎన్నికలకు వెళ్లేందుకు కాంగ్రెస్ యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

నాస్తిక మేళాకు తరలిన నాయకులు

అమరచింత, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా నిడమర్రు చార్వాక ఆశ్రమంలో ఈ నెల 8,9 తేదీల్లో జరిగే 32వ నాస్తిక వేలకు అమరచింత, వనపర్తి ప్రాంతాల నుండి నాస్తికులు తమ కుటుంబ సభ్యులతో శుక్రవారం తరలి వెళ్లారు. రెండు రోజుల పాటు జరిగే మేళాలో మేధావులు, భౌతిక వాదులు, హేతువాదులు, నాస్తికులు, ప్రొఫెసర్లు, సాంకేతిక పరిజ్ఞానం, మానవ పరిణామం, మూఢనమ్మకాలు అనే అంశాల పై సమగ్రంగా విశ్లేషిస్తారని తెలిపారు. నాస్తిక మేళాకు తరలి వెళ్ళిన వారిలో జిల్లా అధ్యక్షులు జాకబ్ ఏ జాకబ్, నాస్తిక సమాజం (అధ్యక్ష కార్యదర్శులు) (శ్రీరామ్, (ఏఐటియుసి) రమేష్ (ఏఐఎస్ఎఫ్), ఎస్. రవి (సిఐటియు) కళానందం (ఎంపీ ఆర్ డి) (దివ్యాంగుల సంఘం) కే .సూరి, మెహబూస, శేఖర్, పురం పద్మ, అజ్జపాగు పద్మ తదితరులు ఉన్నారు.

వాలీబాల్ క్రీడాకారులకు ఘన సన్మానం

క్రీడాకారులను సన్మానిస్తున్న నాయకులు

కొత్తకోట,ఫిబ్రవరి7 ప్రభాతవార్త : మదనాపురం మండల కేంద్రం ఇటీవల జీనగరాల గ్రామంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో మదనాపురం వాలీబాల్ జట్టు విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు గ్రామపంచాయతీ ఆవరణలో జిల్లా జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మండల నాయకులతో కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ టౌన్ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, విండోసభ్యులు మద్దెలశ్రీనివాసులు,నాయకులు కావలికుట్టి, డీలర్ వెంకట్‌రాములు,యాదగిరి, లైబ్రరీ లక్ష్మయ్య, భాస్కర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గన్నేపల్లి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టకు ఎమ్మెల్యే విరాళం

కొత్తకోట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : కొత్తకోట పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కృష్ణ ఆలయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం సందర్శించి రెండు లక్షలు విరాళం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంత పెద్ద శ్రీకృష్ణ ఆలయం లేదని ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన శ్రీ కృష్ణ కమిటీ సభ్యులందరినీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ న

దోచుకున్నదంతా కక్కిస్తా

◆ ఐదేళ్ల అవినీతిని బయటపెడతా ◆ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్

భూత్పూర్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త: మున్సిపాలిటీని పాలించిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ తన ఐదేళ్ల పాలనలో దోచుకున్నదంతా తమ ఎమ్మెల్యే జీఎంఆర్‌తో విన్నవించి మాజీ చైర్మన్‌చే కక్కిస్తానని,ఐదేళ్ల కాలంలో మున్సిపాలిటీలో జరిగిన అవినీతిని బయటపెడతానని భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ స్పష్టం చేశారు.మున్సిపాలిటీలో ఆర్థిక వనరులండి అద్దె ట్రాక్టర్లనుపయోగించి చైర్మన్ తన ఐదేళ్ల హయాంలోరు.56లక్షల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారనిఆరోపించారు.శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో మీడియాతో మాట్లాడుతూ మున్సిపాలిటీకి ఏటా రు.2.46కోట్ల ఆదాయం వస్తుందని ఐదేళ్లలో రు.12కోట్ల లెక్కలు తేలాల్సి ఉందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశారని ఆరోపించారు.రెండు ట్రాక్టర్లను అద్దెకు తీసుకుని చైర్మన్ అవినీతికి పాల్పడుతూ లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు.ఐదేళ్ల కాలంలో జరిపిన లావాదేవీలపై బహిరంగ సమీక్ష నిర్వహించి లెక్కలు తేలుస్తామని అన్నారు.

మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

శిక్షణలో పాల్గొన్న మహిళలు

రాజాపూర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: అఖిలభారత సమన్వయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఇచ్చిన మూడు రోజుల శిక్షణ అద్భుతమని రాజాపూర్ మండలం అగ్రహారం పొట్లపల్లి మహిళా రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలభారత సమన్వయ పరిశోధన సంస్థ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ ప్రొ॥ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఐసిఏ ఆర్‌సి ఎస్సీ సబ్ ప్లాన్ మహిళా సాధికారతకు సుస్థిరమైన వ్యవసాయ సాంకేతిక పద్ధతులపై కమ్యూనిటీ సైన్స్, డీన్ డా.డి.విజయలక్ష్మి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాజాపూర్ మండల పరిధిలోని అగ్రహారం పొట్లపల్లి, ముష్టిపల్లి, ఆండపూర్ గ్రామాలకు చెందిన దాదాపు 30 మంది ఎస్సీ మహిళలకు పుట్టగొడుగుల పెంపకం, వర్మి కంపోస్టే తయారీ, ఏఐసిఆర్‌పి సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారని, మహిళలు సొంతంగా వ్యాపారం చేస్తూ కుటుంబానికి అండగా నిలవాలని, మహిళలు స్వయం శక్తితో ఎదగాలని ఈ శిక్షణలో సూచించినట్లు వారు పేర్కొన్నారు.

నంది వడ్డేమాన్‌లో వైభవంగా కర్మాంగ స్నపనం

కర్మాంగ స్నపనం నిర్వహిస్తున్న అర్చకులు

బిజినేపల్లి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: నంది వడ్డేమాన్ గ్రామంలో శుక్రవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో వైభవంగా కర్మాంగ స్నపనం నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య ఉదయం ద్వారతోరణ ధ్వజకుంభారాధన, ప్రాతరారాధన, అర్చన, సేవాకాలం, బాలభోగ నివేదన, తిరుప్పావై శాత్తుమొఱ, తీర్థ ప్రసాద వినియోగం. చతుస్థానార్చన, ఖికర్మాంగ స్నపనంఖి,హోమం,నివేదన, పూర్ణాహుతి, బలిప్రదానం, శాత్తు మొఱ, వంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ద్వారతోరణ ధ్వజ కుంభారాధన, చతుస్థానార్చన ఖిజలాధివాసముఖి, హోమం, నివేదన, పూర్ణాహుతి, బలిప్రదానము, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు.జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి నంద కిషోర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ ,లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్ అన్నారు. శుక్రవారం నారాయణపేట పట్టణంలోని సాయి స్కూల్ మరియు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవా లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడేతమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్ములన, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా, ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయన్నారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ రకాలైనటువంటి విశ్వకర్మ యోజన కిసాన్ సమ్మాన్ యోజన,కిసాన్ సమృద్ధి యోజన పథకాలు ఉన్నాయని తమ తల్లితండ్రులకు తెలియజేయజెసి వాటిని ఉపయోగించుకోవాలని వివిధ ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.

సమీకృత మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలని వినతి

సమీకృత మార్కెట్‌ను వినియోగంలోకి తేవాలని మున్సిపల్ కమిషనర్ సైదులుకు వినతి

అయిజ, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: పట్టణంలో నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్ ను వినియోగం లోకి తేవాలని శుక్రవారం భారతీయ జనతాపార్టీ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సైదులకు వినతి పత్రం అందించారు. అంతకు ముందు కొత్తగా మున్సి పాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సైదులును పట్టణ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో, పూలమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ నిర్మాణానికి రూ.2 కోట్ల రూపాయలకు పైగా ప్రజాధనంతో నిర్మించిన ఇప్పుడు నిరుపయోగంగా పడి ఉందని అయితే రోడ్డు పక్కనే చేపలు, మాంసం, కూరగాయలు ఇతర విక్రయాలు జరుగుతుండడంతో, వ్యర్థాలతో రోడ్డు అపరిశుభ్రంగా మారడమే కాకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని ఈ సమస్యను అధిగమించేందుకు సమీకృత మార్కెట్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని నూతన కమిషనర్ కు విన్నవించారు. సమీకృత మార్కెట్ లో మాంసం ఒక పక్కన, మరో ప్రక్కన కూరగాయలు, పూలు, పండ్లు ఇలా అన్ని ఒకేప్రదేశంలో దొరికినట్లయితే ప్రజలకు విక్రయించడానికి సులువుగాఉంటుందిని తెలిపారు. సమీకృత మార్కెట్లో వీధి దీపాలు, సిసి.రోడ్లు, సిసి.కెమెరాలు, మంచినీరు ఇతర మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలిని ఎండా,వాన కురిసిన, ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి విద్యుత్ దీపాలతో రాత్రిపూట మార్కెట్ సదుపాయం ఉండేలా చర్య తీసుకోవాలని, అయిజ పట్టణ, మండల ప్రజలు తరఫున మీకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరయ్య చారి, జిల్లా ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, గడిగ రఘు, కే.శివ తదితరులు పాల్గొన్నారు.

రైతు దీక్షను విజయవంతం చేద్దాం

- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఉప్పల వెంకటేష్

వెల్దండ, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13న ఆమనగల్లులో నిర్వహించే రైతు ధీక్షను విజయవంతం చేద్దామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు మద్దతుగా నిర్వహించే రైతు ధీక్ష కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డితో పాటు ముఖ్య నాయకులు విచ్చేస్తున్న ధీక్షకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రైతుధీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చిందని నేడు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత హామీలను తుంగలో తొక్కి అసమర్థ పాలన కొనసాగిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాడుదామని అన్నారు. కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోళిశ్రీనివాస్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డి, నాయకులు జంగిలి నిరంజన్, చల్లా మధుసూదన్‌రెడ్డి, శ్రీను, రవి, శేఖర్ తదితరులు ఉన్నారు.

మహిళలు క్రీడల్లో రాణించాలి

■నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మహిళలు క్రీడల్లో రాణించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో జనవరి 28నుండి ఫిబ్రవరి 1వరకు జరిగిన మూడవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2025లో భాగంగా నారాయణపేట జిల్లా నుండి ఆర్మూడ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి లాంగ్ జంప్‌లో 4.10 మీటర్ల జంప్ చేసి బ్రౌన్ మెడల్ సాధించడం జరిగింది. శుక్రవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను ఎస్పీ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలవడం జరి గింది. ఎస్పీ మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణికి మెడల్ ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

మెడల్ బహూకరించి సన్మానిస్తున్న ఎస్పీ

ఎస్పీ మాట్లాడుతూ క్రీడలలో మహిళలు రాణించాలని తెలిపారు. క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర వహిస్తాయని క్రీడలుశారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని,క్రీడాకారులు తమ కృషి పట్టుదలతోసాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణం అని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ తెలిపారు.

ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నారాయణపేటటౌన్,ఫిబ్రవరి7 ప్రభాతవార్త: ప్రజలు రోడ్డు భద్రతనియమాలు పాటించాలని,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రేవతి అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని సత్య నారాయణ చౌరస్తా, యాద్గిరి ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు, వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా మహిళా ఎస్సై రేవతి మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదు అని,సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే వాహ నదారులు మద్య పానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుందని, జాగ్రత్తగా వచ్చే వారి వాహనాలకు కూడా రోడ్డు ప్రమాదాలు జరిగా అవకాశం ఉంటుంది అని డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీల్లో దొరికితే జరిమానాతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. మద్యపానం సేవించడం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశంఎక్కువగా ఉంది కాబట్టి వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులునరేష్, గోవింద్ రెడ్డి, వాహనదారులు పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ కులగణన సర్వే పెద్ద బోగస్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే మొత్తం తప్పుల తడకగా ఉందని బీజేపీ నాయకులు ఆసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో కుల గణన సర్వేపై పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ బీసీ కుల శాతం పూర్తిగా తగ్గించి తప్పుడు లెక్క చూపుతుందని గత ప్రభుత్వంలో సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ లు 53 శాతం ఉంటే కాంగ్రెస్ చేసిన కుల గణన సర్వేలో 42 శాతం ఉన్నట్లు తప్పుడు లెక్కలు చెబుతున్నారు. పది సంవత్సరాల్లో జనాభా పెరుగుతుంది కానీ తగ్గదు అలాంటిది బీసీ కుల జనాభా దాదాపు పది శాతం తగ్గినట్లు లెక్కలు చెబుతున్నారు. ఇతర కులాలను బీసీలో చేర్చి ఎక్కువ చూపడం బీసీ లకు అన్యాయం చేయాలని చూస్తే చూస్తూ ఎవరు కూర్చోరని కాంగ్రెస్‌కు బీసీల గుణపాఠం తప్పదని బిజేపి పార్టి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ అన్నారు. కుల గణన కు బీజేపీ వ్యతిరేకం కాదు కాని తప్పుడు లెక్కతో తక్కువ చూపడం వ్యతిరేకం అన్నారు. కులాలను విడగొట్టడం చిల్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ పట్టణ అధ్యక్షులు మిర్చి వెంకటయ్య బీసీలకు ఈ విధమైన అన్యాయం చేస్తే బీసీలమంత ఏకమై ప్రభుత్వ పై పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్య నారాయణ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో విద్యాబోధన

చిన్న చింతకుంట, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: మండల ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యే పద్ధతిలో విద్యాబోధన జరగాలని మండల విద్యాధికారి మురళి కృష్ణ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల భవన ఆవరణలో డీఎస్సీ 2024లో నియమితులైన ఉపాధ్యాయులకు పిల్లల బేసిక్ సాధనపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణకు ముఖ్య అతిథిగా ఎంఈఓ మురళీకృష్ణ హాజరై మాట్లాడుతూ పిల్లల బేసిక్ సాధనపై నూతన ఉపాధ్యాయులకు అవగాహన కోసం రాష్ట్ర, జిల్లా లో రిసోర్స్ పర్సన్‌లను తీసుకోవడం జరిగిందన్నారు.పిల్లల బేసిక్ సాధనపై అవగాహనతో పాటు పాఠశాల పరిపాలన మరియు నిర్వహణతోపాటు పాఠశాల సమయ పారిణి, సిలబస్‌తో పాటు ముఖ్య అంశాలను వివరించారు. మౌలిక భాష గణిత సామర్థ్యాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు జిల్లా స్థాయి రిసోర్స్‌పర్సన్లుగా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రకాష్,నాగరాజులను నియమించడం జరిగిందన్నారు. తెలుగు ఆంగ్లంపై ఎఫ్ఎల్ఎన్ యొక్క సోపానాల గూర్చి

నూతన ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ

పూర్తిగా వివరించడం జరిగిందన్నారు. తెలుగు, ఆంగ్లం పాఠ్యపుస్తకాల ఆధారంగా బోధన జరగాలన్నారు. ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళిక పుస్తకాల ఆధారంగా రోజువారీగా బోధించిన అంశాన్ని అభ్యసన దీపికలో అదే రోజు విద్యార్థులచే అభ్యాసం చేయించాలని రిసోర్స్ పర్సన్‌లు సూచించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో సీఆర్పీలు విజయ సింహ, ప్రవీణ్, మంజీర్, కవిత, నూతన ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ ప్రత్యేక శిబిరాలు విజయవంతం

బిజినపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ టీ.బి. క్షయ ముక్త్ భారత్ వందరోజుల కార్యక్రమంలో లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మంగనూర్, గౌరారం గ్రామాలలో శుక్రవారం క్షయ వ్యాధి నిర్ధారణ ప్రత్యేక శిబిరాలు నిర్వహించారు. లట్టుపల్లి వైద్యాధికారి డా. బి.నారాయణ స్వామి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉండి,నోటి ద్వారా రక్తం పడడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రత్యేకంగా తేమడ పరీక్ష రోగుల నుండి సేకరించినట్లు తెలిపారు. ప్రత్యేక శిబిరంలో రోగులను పరీక్షించి చిరు వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించినట్లు తెలిపారు. వైద్యాధికారి డా. టి.ప్రసన్న, క్షయవ్యాధి సూపర్‌వైజర్ శ్రీనివాసులు, బాలమణి, ల్యాబ్ టెక్నీషియన్ బి.చంద్రశేఖర్,ఫార్మసిస్ట్ కె.శ్రీనివాస్,ఆరోగ్య కార్యకర్తలు అబ్దుల్ సలీం, పి.జ్యోతి, ఎం.బోజ్జమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంగనూరులో క్షయ నిర్ధారణ ప్రత్యేక శిబిరం

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన శంకర్‌జీ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు భీమయ్యగౌడ్ పరామర్శించి రూ.6వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నర్సింహా ముదిరాజు, నాయకులు మైసయ్య, సత్యం, ఎండి.అలీలోద్దీన్, లాలయ్య, రామరాజు, కొండల్ తదితరులు ఉన్నారు.

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

బిజినపల్లి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త : ఈనెల 10,17 తేదీల్లో 01 నుంచి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలను అందిస్తున్నట్లు బిజినపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డా.ఎం.శివకుమార్ తెలిపారు.శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల్లో నులిపురుగులు, నట్టలు, కొంకి పురుగులు లాంటివి కడుపులో ఏవైనా ఉన్నా ఆల్బెండజోల్ మాత్రవల్ల నిర్మూలించ బడతాయని అన్నారు.ఈవ్యాధితో బాధపడుతున్న వారు రక్తహీనత, శారీరక బలహీనతలు, పోషకాహార లోపాలు కడుపునొప్పి వీటివల్ల విద్యార్థుల హాజరు శాతం తగ్గడమే కాకుండా వారి శారీరక మానసిక ఆరోగ్య పరిస్థితి కూడా క్షీణిస్తుందని అన్నారు. పాఠశాలలో అర్హులైన బాల బాలికలు అందరూ కూడా తప్పనిసరిగా మాత్రలను వేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలోనులి పురుగుల వల్ల కలిగే నష్టాలు అవి రాకుండాతీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వ్యక్తిగత పరిశుభ్రత పై తెలియజేశారు.ఈ కార్యక్రమంలోలట్టుపల్లి వైద్యాధికారి డా. బి. నారాయణ స్వామి, డా. ఆలోచన, మండల విద్యాధికారి పి.రఘునందన్ శర్మ,ఆరోగ్య విస్తరణ అధికారిరమేష్ కుమార్, బాదం రాజేష్, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్కూల్ నోడల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

బిజినపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మండలంలోని గౌరారం తండాలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మెంబర్ గోవింద్ నాయక్, వెల్గొండ పార్టీ నాయకులు పర్వత్‌రెడ్డి కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ పార్టీ అధ్యక్షుడు పులేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇస్లావత్ జ్యోతి, వంశీనాయక్,చిన్నారెడ్డి,జగదీశ్‌రెడ్డి, రిజ్వాన్ పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

బిజినేపల్లి, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: దేశంలో పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. కార్ముండకు చెందిన పార్టీ కార్యకర్త బొట్క భీముడు మృతితో తండ్రి రాములుకు రూ.2చెక్కును అందించారు. మర్రి మాట్లాడుతూ పార్టీల మనుగడ పార్టీ కార్యకర్తల మీద ఆధార పడి ఉంటుందని, ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కెసిఆర్ పార్టీ కార్యకర్తలకు మిగతా ఏ పార్టీలకులేని విధంగా భీమా సదుపాయం కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు పోరాటం చెయ్యాలి అని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి, సురభి శేఖర్ రావు, మాజీ సర్పంచ్ గుడిసె తిరుపతయ్య, చిన్నారెడ్డి, సుంకు శ్రీనివాస్ గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాపన్ పల్లిలో పశువైద్య శిబిరం

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: దామరగిద్ద మండలం బాపనపల్లి గ్రామంలో శుక్రవారం పశు వైద్య అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పశువైద్య క్యాంపు నిర్వహించడం జరిగింది. క్యాంపులో భాగంగా 50 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా అనారోగ్యంతో ఉన్నపశువులకు టీకాలు వేయడంతో బాటు కృత్రిమ గర్భధారణపై రైతులకు అవగాహన కల్పించారు.సూపర్‌వైజర్ నర్సింలు, గోపాల మిత్రులు వెంకట్రాములు,హరికృష్ణతో పాటు రైతులు ఉన్నారు.

వేసవి శిబిరం కరపత్రాలు విడుదల

కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాల కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. స్థానిక కృష్ణగోకులం కళాశాలలో ట్రస్మా నాయకుల చేతుల మీదుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 25 నుండి మే25 వరకు, నారాయణపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలోని 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులను లేజిక్, ల్యాంగ్వేజ్, లైఫ్ స్కిల్స్‌లలో శిక్షణ, కల్చరల్, కార్యక్రమాలలో 30 రోజుల పాటు అవగాహన ఇచ్చి సర్టిఫికెట్ లను అదజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఖదీర్, రాజేష్ కుమార్, కోశాధికారి భరత్, ఆ సంస్థ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి బాలకృష్ణ, నారాయణపేట జిల్లా ఇంచార్జి పవన్ కళ్యాణ్, మండల ఇంచార్జ్ భీమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి

పెబ్బేర్, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన రేపల్లె ఎల్లస్వామి కూతురు రేపల్లె మౌనిక (20) శుక్రవారం రోజు ఉదయం బట్టలు ఉతుక్కుంతూ నీళ్ల అవసరం పడడంతో మోటార్ స్విచ్ ఆన్ చేసే క్రమంలో షాక్ తగిలి మౌనిక అక్కడికక్కడే మృతి ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికొచ్చిన పాపకరెంట్ షాక్‌తో మరణించడం వల్ల విషాదంతో కాలనీ వాసులు తీవ్ర మనస్తాపం చెందారు.

చలో ఢిల్లీ వాల్‌పోస్ట

గురుకులాలపై ప్రభుత్వ సీతకన్ను

మొదటి పేజీ తరువాయి భాగం..

పూలమాలు వేసి నివాళులు అర్పించి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించి తల్లి దండ్రులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఫుడ్ కవిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లతో కలిసి ప్రవీణ్ కు మార్ మాట్లాడుతూ 275 ఉన్న గురుకులాలను ఆనాడు ముఖ్యమంత్రి కెసి ఆర్ పాలనలో 1000 గురుకులాలుగా ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయిలో దళిత గిరిజన బిసి విద్యార్థులకు చక్కటి విద్యను అందించి ఉన్నత స్థాయి లో రాణించే విధంగా కృషి చేశారు.ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురుకులాలపైకక్ష్య సాధింపు చర్యలు చేపడుతున్నారని, నేడు ఎందరో విద్యార్థులు అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలలో 10 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు, వాటిపై ప్రభుత్వం పర్యవేక్షణ లోపం ఉన్నదని గురుకులాల్లో పర్యవేక్షణ పెంచి మానసిక నిపుణులను పెట్టాలి, నేటికీ విద్యా శాఖ మంత్రి లేకపోవడం శోచనీయమని పాఠశాలలు వైకుంఠధామాలుగా మారుతున్నాయన్నారు. తిరిగి హెల్త్ కమాండ్ సెంటర్ ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారం వచ్చిన తర్వాత కెసిఆర్ ఆనవాళ్లే లేకుండా చేయాలని కక్షపూరితంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని, ఇది ఏమాత్రం తగదని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురుకుల బాట చేపట్టి అందులో ఉన్న లోపాలను ఎత్తిచూపాలని, ప్రయత్నిస్తుంటే ప్రభుత్వం కేసులు నమోదు చేసిందన్నారు. ఆరాధ్య మృతి ముమ్మాటికి ప్రభుత్వ హత్యానేనని పూర్తిగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆరాధ్య కుటుంబానికి రూ.5 కోట్ల పరిహారంతో పాటు ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ధ్యాప విజితారెడ్డి, రాములమ్మ, మోహన్‌రెడ్డి, నిరంజన్, మధుసూదన్‌రెడ్డి, జంగయ్య, జంగిలి యాదగిరి, నగేష్, రమేష్ గౌడు, నరసింహ ముదిరాజ్, నిరంజన్, జంగిలి ఆనంద్, సామెల్, శ్రీను, ప్రసాద్, దేవేందర్, శేఖర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

సంత్ శ్రీ సేవాలల్ జయంతిని
ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

జరిగింది. దీనికి అనుగుణంగా కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. నిర్వహణ కమిటీకి స్థానిక శాసన సభ్యులు అధ్యక్షులు గాను, జిల్లా పౌర సంబంధాల అధికారి కన్వీనర్, అదనపు కలక్టర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, స్థానిక తహశీల్దార్, ఎంపీడీఓ సభ్యులుగా ఉంటారు. ప్రత్యేక అధికారి జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం నాయక్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బా రెడ్డి,గిరిజన సంఘం నాయకులుశంకర్ నాయక్, చంద్రు నాయక్, వాల్యానాయక్, గోవింద్ నాయక్, రాధ కృష్ణ, ఆంజనేయులు, అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బిజినేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : లట్టుపల్లి గ్రామానికి చెందిన బోకి మైబు మృతి చెందడంతో బాధిత కుటుంబానికి మాజీఎంపిటిసి మారేపల్లి చంద్రగౌడ్ రూ. 5వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. భవిష్యత్తులో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అధైర్య పడవద్దు అని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపిటిసి గడ్డం రామచంద్రయ్య ఏలుగు చంద్రశేఖర్ తిమ్మక్క కృష్ణయ్య ఏలుగు వెంకటయ్య నీళ్ల శ్రీశైలం ఉన్నారు.

మత సామరస్యాలకు
ప్రతీక జీడిపల్లి దర్గా ఊర్సు ఉత్సవాలు
-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

దర్గాలో ప్రత్యేక ఫాతిహాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: మత సామరస్యాలకు ప్రతీక జీడిపల్లి దర్గా ఊర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలోని హజరత్ సయ్యద్ సుల్తాన్ షా వలీ దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు. దర్గాపై దట్టీలు, పూలమాలలు సమర్పించి ఫాతిహాల్లో పాల్గొన్నారు. ఊర్సు ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్‌లను దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లోని దర్గాల వద్ద ఊర్సు ఉత్సవాలు నిర్వహించడం ప్రతి ఏటా అనవాయితీగా వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఊర్సు ఉత్సవాల్లో కుల మతాలకు అతీతంగా అందరు కలిసి నిర్వహించుకోవడం శుభ సూచికమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్‌యాదవ్, యెన్నం కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, చుట్టూ ప్రక్కల గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు అర్హులకే మంజూరు
మోడల్ విలేజ్ దేపల్లి పర్యవేక్షణలో తహసీల్దార్

పర్యవేక్షణ చేస్తున్న తహసీల్దార్

నవాబుపేట,ఫిబ్రవరి7 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అర్హులకు మాత్రమే అందుతాయని గ్రామాలలో స్వీకరించిన ఎల్1, ఎల్2, ఎల్3 దరఖాస్తులను పక్కాగా పర్యవేక్షణ చేపడుతున్నారని ఇండ్ల పరిశీలనపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిన్న శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం మోడల్ విలేజ్‌లో భాగంగా దేపల్లి గ్రామంలో మోడల్ విలేజ్‌ను మండల అధికారులు తహసిల్దార్, ఎంపీడీఓ గ్రామ కార్యదర్శి సమక్షంలో పర్యవేక్షణ జరిపారు. ఎల్1 నివేదికలో సొంత ఇంటి స్థలం ఉన్న అర్హులైన లబ్దిదారుల పేర్లు నమోదు చేయాలని,ఎల్2 నివేదికలో ఇంటి స్థలం లేనివారి లబ్దిదారుల పేర్లు తీసుకోవాలన్నారు. అర్హులు కాని వారుఎల్3 నివేదికలో నమోదు చేయాలన్నారు. మండలానికి ఒక గ్రామం చొప్పున సేకరించి లబ్దిదారులలో అర్హులైన వారి పేర్లు ఎల్3లో ఉంటే ఎల్1లోకి తీసుకోవాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నివేదిక రూపొందించి అందించాలన్నారు. మంజూరైన ఇండ్లు పక్కాగా నిర్మించుకునేందుకు, మరమ్మతులు చేపట్టేందుకు, అదనంగా పెంచుకునేందుకు, ఇంటిపై మరో ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్‌తో పాటు ఆర్ఐ కిరణ్‌కుమార్ ఏపీవో జ్యోతి గ్రామ ప్రజాప్రతినిధులు, దేపల్లిపల్లి వెంకటేష్‌గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మునవర్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాలు ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు

తెలకపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కోడిపందాలు ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శుక్రవారం స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరణ ప్రకారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామ శివారులో ఉన్న బుగ్గస్వామి గుడి జాతర దగ్గర పెద్దపల్లి బాలస్వామి, కస్తాల భాస్కర్, చాకలి సలేశ్వరం, రామకృష్ణ, వెంకటయ్య కోడిపందాలు ఆడుతుండగా వారిని పోలీసులు పట్టుకున్నారు వారి దగ్గర నుండి రెండు కోళ్లు, 3 వేలు పట్టుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మహానీయుడు సంత్ సేవాలాల్

- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

- జడ్చర్లలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి సేవాలాల్ జయంతి పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల ఫిబ్రవరి7, ప్రభాతవార్తః బంజారాల ఆరాధ్య దైవం,బంజారా జాతిని సంచార జీవనం, తండాలను ఏర్పాటు చేసుకుని,వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకుని,చెడు అలవాట్లు మానుకుని చదువును,వ్యాపారాలను,రాజకీయాలను ప్రేమించాలని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎడ్లబండిపై ప్రయాణిస్తూ ఉప్పు వ్యాపారం చేస్తూ జాగృతం పరిచిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గడ్డం ప్రసాద్ కొనియాడారు. జడ్చర్ల మండల పరిధిలోని పోలేపల్లి సెజ్‌లో గిరిజన విద్యార్థి సంఘం, లంబాడి హక్కుల పోరాట సమితి, సంత్ శ్రీ సేవాలాల్ జయంతి ఆలయ కమిటీ,గిరిజన సంఘాల సమైక్య జడ్చర్ల తరఫున తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, జడ్చర్ల శాసనసభ్యులు జనుంపల్లి అనిరుధ్ రెడ్డి చేతుల మీదుగా ఫిబ్రవరి 15న జరిగే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. మహనీయుని చేసిన సేవలకు మరియు అభివృద్ధికి చిహ్నంగా జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోసిగ్నల్ గడ్డ,ఎంపిడిఓ ఆవరణలో అంబేద్కర్ భవన్ ఎదురుగా సేవాలాల్ భవనం నిర్మాణానికి 1000గజాల స్థలాన్ని కేటాయించాలని, సేవాలాల్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని, సిగ్నల్ గడ్డ వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్,మహాత్మా జ్యోతరావు ఫూలే విగ్రహాల పక్కనే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఈ మేరకు నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్యావత్ రమేష్ నాయక్, లోకేష్ నాయక్, కౌన్సిలర్ చైతన్య చౌహాన్, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి రాంచందర్ నాయక్, ట్రెజరర్ రాజూనాయక్, కార్యదర్శులు వెంకటేష్, బాలకోటి,రమేష్ నాయక్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

◆ పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ◆ కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహా సంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో కొల్లాపూర్, వీపనగండ్ల, కోడేరు,పెంట్లవెల్లి మండలాలకు చెందిన 250 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ. 2 లక్షల లోపు రైతురుణాల మాఫీ, రైతు భరోసా, సన్నాలకు క్వింటాలుకు రూ. 500 బోనస్, రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం పరిమితి పెంపు,ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో గత బీఆర్ ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పు చేసిందని, నెలకు రూ.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి జూపల్లి

6500 వడ్డీ కడుతున్నామని, ఇంత అప్పుల భారం ఉన్న దశలవారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అర్హులైన ప్రతి ఒకరు ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఎవ్వరం గీత దాటలేదు..

◆ నియోజకవర్గ సమస్యలపైనే మాట్లాడాం..

◆ ఖైదీ నెంబర్ 150లో చిరంజీవిలా నా పోరాటం..

◆ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: తాము ఎవ్వరం గీత దాటలేదని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాజడ్చర్లలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ఉదండాపూర్ ప్రాజెక్టులో బీఆర్ఎస్ హయాంలో ఇన్‌ఫ్రా కంపెనీకి డబ్బులు పెంచి ఇచ్చారు కానీ, రైతులకు ఇవ్వాల్సిన పరిహారం డబ్బులు పెంచలేదని తన పోరాటం అంతా దాని గురించే అన్నారు.ఖైదీ నెంబర్150 సినిమాలో పేదల భూములు పెద్దలు లాక్కొంటారు..దానికి చిరంజీవి అడ్డుపడుతున్నా డని అతనిపై తప్పుడు ఆరోపణలు చేసి జైలుకు పంపిస్తారని, ఇక్కడ కూడా ఇదే జరుగుతుందన్నారు. సినిమాలో లాగే కొంత మంది ధనవంతులు మీడియాను బెదిరిస్తున్నారని, మీడియా బయ టకు రావాలన్నారు. భయపడకుండా కథనాలు రాయాలని,రైతులకున్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యేల రహస్య భేటీపై ఎమ్మెల్యే స్పందిస్తూ.. తామంతా బిర్యానీ తిని స్వీట్లు తిని వెళ్లిపోయామని ఇంకేమీ మాట్లాడలేదని చెప్పారు. తాను చెపాలనుకున్నది సీఎల్పీ సమావేశంలో సీఎంకు లెటర్ రూపంలో రాసి ఇచ్చానని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలమూరు జిల్లావాసి కాబట్టి ఫండ్స్ ఎక్కువ తెచ్చుకోవాలనే మాట్లాడామని, తాను ఉదండాపూర్ ప్రాజెక్టు బాధితులకు పరిహారం పెంచి ఇవ్వాలనే విషయాలపై మాట్లాడానని చెప్పారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో సీలింగ్ పొలాలను పట్టా చేసుకున్నారని అది ఎక్కడో మీడియాకే బాగా తెలుసని, ఇకపై తన వద్దకు రావొద్దంటూ చెప్పారు.తనగురించిమీడయాలోగంటగంటకు ఎలా కథనాలు ఇచ్చారో రైతుల భూముల గురించి అలాగే కథనాలు రాయాలని కోరారు.

ఇందిరమ్మ కమిటీలే ఫైనల్

◆ అధికారులు ఇందిరమ్మ కమిటీలను కలుపుకొని పోవాలి

◆ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ

జడ్చర్ల, ఫిబ్రవరి7 ప్రభాతవార్త: ఇందిరమ్మ కమిటీల ఆమోదంతోనే అధికారులు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. కమిటీ సభ్యులు లేకుండా గ్రామాలలో లబ్దిదారుల గురించి విచారణ, సర్వే కార్యక్రమాలు కూడా చేయకూడదని స్పష్టం చేసారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసే క్రమంలో కొన్ని గ్రామాల్లో అధికారులను ఇందిరమ్మ కమిటీ సభ్యులను పట్టించుకోవడం లేదనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని శుక్రవారం మీడియాకు విడుదల చేసినఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధంగా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించిన ప్రాంతాల్లో కమిటీ సభ్యులు నిరసన తెలిపారని కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. అయితే గ్రామీణ, పట్టణప్రాంతాల్లో అర్హులైన లబ్దిదారులను గుర్తించడంలోనూ, అనర్హులను ఏరివేయడంలోనూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కీలకమని అనిరుధ్ రెడ్డి గుర్తు చేసారు. ఇందిరమ్మ కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా అధికారులు సిద్ధం చేసిన ఇందిరమ్మ గృహ లబ్దిదారుల జాబితాలు ఫైనల్ కాదని మరోసారి పునరుద్ఘాటించారు.

శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు రాణించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్‌రెడ్డి - గీతాంజలి హై స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

విద్యార్థినులను అభినందిస్తున్న ఎమ్మెల్యే కూచకుల్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో ద్వితీయ బహుమతి పొంది జాతీయ స్థాయికి ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని కె.విజ్ఞశ్రీ. ఎం.అభిలను శుక్రవారం క్యాపు కార్యాలయంలో ఎమ్మెల్యే పూల బొకేలతో ఘనంగా సన్మానించి అభినందించారు. విజ్ఞ శ్రీ,అభిలను జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనలో సత్తా చాటాలని సూచించారు. విద్యార్థులను తీర్చిదిద్దిన గీతాంజలి హైస్కూల్‌అధ్యాపక బృందాన్ని పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల డైరెక్టర్ జోసెఫ్ రాయ్, డైరెక్టర్లు చిదిరే నరేష్, తీగల మురళి, కె.సరిత, సైన్స్ అధ్యాపకులు మెరిన్ జార్జ్, ఫ్రెడ్ విల్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

◆ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ రోడ్డుప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు.కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్‌ను ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈమధ్య రోడ్డు ప్రమాదాలు చాలా చోటు చేసుకుంటున్నాయని, వాటి నివారణకు మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కృషి, అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని ఫౌండేషన్ సభ్యులను ప్రత్యేకంగాఅభినందించారు. ఇలాంటి కార్యక్రమాల్లో స్వచ్ఛంధ సంస్థలు పాల్గొనడం విశేషం అన్నారు. సమాజ మనుగడ పురోగతికి, శ్రేయస్సులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, యెన్నం భూపతి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, సంజీవ్ యాదవ్, మానవతా ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ శరత్, సందీప్, సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, మహిళా నాయకురాలు రేష్మాబేగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మానవతా ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

దేశంలో కులగణన చేసిన మొదటి రాష్ట్రం

మొదటి పేజీ తరువాయి భాగం..

ఖర్గేకు ఫిర్యాదు చేశానని తప్పుడు వార్తలు ప్రచురించారని అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల అమలకు న్యాయం చేస్తామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, వందకు వంద శాతం ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సిసి రోడ్ల నిర్మాణానికి, బీసీ కమిటీ హాల్, గ్రామీణ వైద్యాలయంకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్, మాజీ సర్పంచులు చక్రవర్తి, రంజిత్ కుమార్, సురేందర్ సింగ్, ఎంపిటిసిలు పుష్పావతి, మౌలాలి, పిఎసిఎస్ అధ్యక్షులు నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, ఎంపీడీవో రమణారావు, ఎంపీఓ రామస్వామి, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ నాయుడు, క్యాథూర్ రాముడు, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలి
◆ గద్వాల అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

అధికారులతో సమావేశమైన అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

గద్వాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : సిఎంఆర్ ధాన్యాన్ని వెంటనే డెలివరీ అయ్యేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ మిల్లర్లకు ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి లో అయన చాంబర్ నందు ఖరీఫ్ 2024-25 ధాన్యం డెలివరీ పై పాల్గొన్న 37 రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచినధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లింగ్ చేసి సరఫరా చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. సిఎంఆర్ రైస్ సమయానికి సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ఆహార భద్రతలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉంటుందని ఆయన అన్నారు. సన్న బియ్యాన్ని సమర్థవంతంగా డెలివరీ చేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25 పంటకు సంబంధించిఇప్పటివరకు ఇవ్వని బ్యాంకు గ్యారెంటీలను త్వరగా ఇవ్వాలన్నారు. ప్రతి రైస్ మిల్లులో నిలువ ఉంచిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని డి.టి. లకు సూచించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ స్వామి కుమార్, జిల్లా మేనేజర్ విమల, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పెబ్బేరు మున్సిపల్ కమిషనర్

పెబ్బేరు,ఫిబ్రవరి7 ప్రభాతవార్త: పెబ్బేరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అశోక్ రెడ్డి శుక్రవారం పనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ని పనపర్తి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

చట్టాలపై అవగాహన

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ ,లీగల్ ఎయిట్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మిపతి గౌడ్ అన్నారు. శుక్రవారం నారాయణపేట పట్టణంలోని సాయి స్కూల్ మరియు చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవా లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లా డుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడేతమ హక్కులను నిర్భయంగా పొందు తారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్ములన, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా, ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతాయన్నారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ రకాలైనటువంటి విశ్వకర్మ యోజన కిసాన్ సమ్మాన్ యోజన,కిసాన్ సమృద్ధి యోజన పథకాలు ఉన్నాయని తమ తల్లితండ్రులకు తెలియజేయజెసి వాటిని ఉపయోగించుకోవాలని వివిధ ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.